మహదేవపూర్ : కేక్ కట్ చేస్తున్న క్రిస్టియన్ సోదరులు

టేకుమట్ల : చర్చిలో క్రిస్మస్ వేడుకలు


కాటారం : మండలంలోని విలాసాగర్ గ్రామంలోని చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ

ఘనంగా క్రిస్మస్

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో వేడుకలు
- హాజరైన మంత్రి సీతక్క, ప్రజా ప్రతినిధులు
- కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్న క్రైస్తవులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో పాస్టర్‌లు, క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బెతస్తా చర్చి, హనుమాన్‌నగర్ ఐనోమ్ ప్రార్థన మందిరాల్లో జరిగిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. యేసుప్రభు ఆశీర్వదాంతో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో జీవించాలని ఆయన కోరుకున్నారు. ఆయన వెంట అయిత ప్రకాష్, ముంజాల రవీందర్ గౌడ్, దాట్ల శ్రీనివాస్, సాంబమూర్తి, అప్పం కిషన్ తదితరులున్నారు. అలాగే మంజూర్‌నగర్ కల్వరీ చర్చిలో జరిగిన వేడుకల్లో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొనారు. మహదేవపూర్ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎంపీపీ బన్సోడ రాణిబాయి, జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, సర్పంచ్ శ్రీపతి బాపు, టేకుమట్ల మండల కేంద్రంతో పాటు దుబ్యాల, గుమ్మడవెల్లి, కుందనపల్లి, రామకృష్ణపూర్(టీ), వెలిశాల గ్రామాల్లోని చర్చిల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. మహాముత్తారం మండలంలోని అన్ని గ్రామాలతో పాటు కాటారంలోని 24 జీపీల పరిధిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగగా, విలాసాగర్ చర్చిలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య పాల్గొని కేట్ కట్ చేశారు. అలాగే చిట్యాల మండల కేంద్రంతోపాటు చల్లగరిగ, జూకల్, గాంధీనగర్, శాంతి నగర్, అందుకుతండాతో పాటు మొగుళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని క్యాథిలిక్ సెయింట్ పీటర్ చర్చిలో జరిగిన వేడుకల్లో మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట జిల్లా ఎస్పీ గౌష్‌ఆలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు జంగాలపల్లి, అబ్బాపురం, జాకారం, మల్లంపల్లి, దేవగిరి పట్నం గ్రామాల్లోని చర్చిల్లో ప్రార్థనలు చేశారు. కార్యక్రమాల్లో మహిపాల్‌రెడ్డి, రేగి, షల్మ, లిల్లి, శాని, గ్రేసీ తదితరులు పాల్గొన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డు, చిన్నబోయినపల్లిలోని చర్చిల్లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు బాదం ప్రవీణ్‌కుమార్, ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, గుడ్ల దేవేందర్, ఎన్‌కేసీ గాంధీ తదితరులు పాల్గొన్నారు. అలాగే మంగపేట మండలం కమలాపురం చర్చిలో పాస్టర్ ఆదాం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొని కేక్ కట్ చేశారు. పలు గ్రామాల్లోని సియోను, సీఎస్ఐ, రోమన్ కేథలిక్, హెబ్రోను, మన్నా, అగాపే తదితర చర్చిల్లో క్రైస్తవులు కేక్‌లు కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గోవిందరావుపేట మండలం పస్రాలోని పెంథకోస్తు ప్రార్థనామందిరంలో నిర్వహించిన వేడుకల్లో మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పాల్గొని కేక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. వాజేడు మండల కేంద్రంతో పాటు పాయబట్ల, ప్రగళ్లపల్లి, మురుమురుకాలనీ, బొల్లారం, చెరుకూరు, టేకులగూడెం, ధర్మవరం, అయ్యవారిపేట, పేరూరు, ఎడ్జర్లపల్లి తదితర గ్రామాల్లో, వెంకటాపురం (నూగూరు) మండలంలోని వెంకటాపురం, ఎదిర, సూరవీడు, ఆలుబాక, పాత్రాపురం, రామచంద్రాపురం గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణపురం మండల కేంద్రంలోని యేసు ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్టియన్లకు శుభాకాంక్షలు తెలిపారు.


ఏటూరునాగారం : దుప్పట్లు పంపిణీ చేస్తున్న మంత్రి సీతక్క

వాజేడు : పాయబాట్ల గ్రామంలోని చర్చిలో ప్రార్థనలు చేసి కేక్‌కట్‌చేస్తున్న కట్టా సౌభాగ్యవతి ,క్రైస్తవ సోదరులు

వెంకటాపురం (నూగూరు) : వేడుకల్లో క్రిస్టియన్లు

మొగుళ్లపల్లి : కేక్ కట్ చేస్తున్న మాధ్యూ అయ్యగారు

చిట్యాల : చల్లగరిగలో క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్న చిన్నారులు

ములుగు రూరల్ : ములుగులోని చర్చి ఫాదర్స్‌తో క్రైస్తవులు

గోవిందరావుపేట : పస్రా చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమ్

సింగరేణి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 25 : భూపాలపల్లి సింగరేణి ఏరియాలో సంస్థ గుర్తింపు సంఘం ఎన్నికలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరగనున్నాయని, భూపాలపల్లి ఏరియాలో మొత్తం 5,300 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. 7వ సారి జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో దాదాపు 13 యూనియన్లు పోటీ పడుతున్నాయని, భూపాలపల్లి ఏరియాలో 9 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 23న పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 27న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని, ప్రతి ఉద్యోగి విధిగా గుర్తింపు కార్డును వెంట తీసుకొని వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని జీఎం కోరారు.

కేటీపీపీ ప్రధాన గేటు ముందు ధర్నా చేస్తున్న బంధువులు

కేటీపీపీలో ఒకరు మృతి

బొగ్గు అన్‌లోడ్ చేస్తుండగా ప్రమాదం

గణపురం, డిసెంబర్ 25 : గణపురం మండలం చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీపీపీ)లో బొగ్గు అన్‌లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు డ్రైవర్ మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి ఫకీర్‌గడ్డకు చెందిన లారీ డ్రైవర్ బుర్ర కొంరయ్య (38) భూపాలపల్లి నుంచి బొగ్గును కేటీపీపీకి తీసుకువచ్చాడు. అన్‌లోడ్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బొగ్గు మీద పడడంతో కొంరయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎస్సై మచ్చ సాంబమూర్తి ఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరుపుతున్నారు. మృతిడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. కాగా మృతుడి బంధువులు ప్రధాన గేటు ముందు ధర్నా చేపట్టారు.

కరోనా ప్రభావం లేదు

- మాస్కులు, సామాజిక దూరం పాటించాలి
- గాంధీనగర్‌లో ఒకే ఇంటిలో ఐదుగురికి కొవిడ్
- భూపాలపల్లి డీఎంహెచ్‌వో మధుసూదన్

జయశంకర్ భూపాలపల్లి. డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : కరోనా కొత్త వేరియంట్ విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ కోరారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి, సామాజిక దూరం పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దగ్గినా, తుమ్మినా చేతి రుమాలు అడ్డం పెట్టుకోవాలని, చేతులను శానిటైజర్, సబ్బుతో శుభ్రం చేసుకోవాలని కోరారు. జిల్లాలో కరోనా ప్రభావం లేదని, కేవలం గణపురం మండలం గాంధీనగర్‌లోని ఒకే ఇంటిలో ఐదుగురికి కరోనా సోకిందన్నారు. ఆ కుటుంబంలోని వృద్ధురాలుకు తొలుత కరోనా సోకగా ఎంజీఎంలో ఐసోలేషన్‌లో ఉందన్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని, తాము ముందస్తుగా ఆమె కుటుంబ సభ్యులు నలుగురికి పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చిందని, వారిని హోం ఐసోలేషన్‌లో ఉంచామని తెలిపారు. వారు కోలుకుంటున్నారని, ఎలాంటి ప్రమాదం లేదన్నారు. ఎవరికైనా జలుబు, జ్వరం, ఆయాసం ఉన్నట్టైతే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలని, పీహెచ్‌సీల్లో కిట్లు, మందులు అందుబాటులో ఉంచామన్నారు. ఇప్పటికే జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేకంగా 30 పడకలతో వార్డును ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు కేసులు రాలేదన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

కాటారం, డిసెంబర్ 25 : మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో ఆదివారం రాత్రి అయ్యప్ప పడిపూజ అత్యంత వైభవంగా జరిగింది. పీచర రామకృష్ణారావు 25వ, జనగామ కార్తీక్ రావు 6వ పడిల ఆధ్వర్యంలో గురుస్వామి శ్రీశ్రీశ్రీ చక్రవర్తుల పురుషోత్తమాచార్యులుచే పడిపూజ కనుల పండువగా సాగింది. ప్రత్యేకంగా పూలతో మెట్లను అలంకరించి అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్వామివారి కీర్తనలు, భజనలతో హోరెత్తించారు. కార్యక్రమంలో పూజారులు నాగరాజుశర్మ, భాను ప్రసాద్‌శర్మ, గురుస్వాములు బచ్చు అశోక్, చీమల రాజు, ప్రభాకర్ రెడ్డి, వెంకన్న, జక్కు మొగిలి, పసుల రామచంద్రం, వెంకటేశ్ గౌడ్, సత్యనారాయణ, సంతోష్, శ్రీనివాస్, సంపత్‌రావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

చిట్యాల, డిసెంబర్ 25 : మండల కేంద్రానికి చెందిన తాళ్ల చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ కోటీశ్వర్, కోశాధికారి సామల రాజేందర్, సంఘం సభ్యులు సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కందుల రమేశ్, రాంచంద్రయ్య, తౌటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి ఉపాధ్యాయుల వినతి

ములుగు రూరల్, డిసెంబర్ 25 : రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్కకు సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు విద్యారంగంతో పాటు కేజీబీవీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు ఇప్పటి వరకు జమ కాలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీశ్‌కుమార్, ఏళ్ల మధుసూదన్, ఉపాధ్యాయులు మంకివి రవి, బాబురావు, సలేందర్ ఉన్నారు.

గుట్టపై నుంచి జారిపడి వ్యక్తి మృతి

మంగపేట, డిసెంబర్ 25 : మండలంలోని మల్లూరు గుట్టపై నుంచి ఓ వ్యక్తి కాలు జారి కిందపడి మృతి చెందిన సంఘటన ఈ నెల 24న జరిగింది. స్థానిక ఎస్సై రవికుమార్ కథనం ప్రకారం మండలంలోని శనగకుంటకు చెందిన ఆక శ్రీనివాస్ (46) ఆదివారం మల్లూరు గుట్టపై తమ బంధువుల పిల్లలకు జరిగిన పుట్ట వెంట్రుకలు తీసే కార్యక్రమానికి వెళ్లాడు. అక్కడ నుంచి కొద్ది దూరంలో ఉన్న ఎద్దుముక్కు జలధార సమీపానికి స్నానం చేయడానికి వెళ్లి బండలపై ఉన్న నాచుపై అడుగు వేసి జారి పడి మృతి చెందాడు. మృతుడి భార్య ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మల్లన్న బోనాలు

మహదేవపూర్/ కాటారం, డిసెంబర్ 25 : మహదేవపూర్ మండలం బెగ్లూర్, కాటారం మండలం వీరాపూర్‌లో సోమవారం మల్లన్న బోనాలు కనుల పండువగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి బోనాలు సమర్పించారు. కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య హాజరై మల్లన్న దేవుడికి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీటీసీ చల్లా పద్మా ఓదెలు, సర్పంచ్‌లు సమ్మక్క, రమేశ్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మహిళ మృతి

మొగుళ్లపల్లి, డిసెంబర్ 25 : మండలంలోని ఇప్పలపల్లికి చెందిన దొనగోని మంజుల (32) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం ఈ నెల 22న ఇంట్లో గ్యాస్ స్టవ్ ఆన్‌చేసి ఆలస్యంగా లైటర్ వెలిగించడంతో ఆమెకు మంటలు అంటుకున్నాయి. కుటుంబ సభ్యులు మంటలార్పి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త లవకుశ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గట్టమ్మ వద్ద భక్తుల సందడి

ములుగు రూరల్, డిసెంబర్ 25 : గట్టమ్మ దేవాలయం వద్ద భక్తులు సందడి చేశారు. సోమవారం సెలువు దినం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు, భక్తులు అధిక సంఖ్యలో లక్నవరం, మేడారం, రామప్ప ప్రాంతాలకు తరలివెళ్లారు. మార్గ మధ్యలోని మొదటి మొక్కుల తల్లి గట్టమ్మ వద్ద ఆగి పూజలు చేశారు.

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Narsampet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to A. Swarupa S/o Rajireddy Resident of H.No. 4-16/A, Vill: Mallampally, Mdl: Mulugu, Dist. Mulugu by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 04 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All That piece and Parcel of Residential House with open place bearing GP Door No. 4-16/2 (Part), consisting of having a total built up area of 796.05 Sq.ft., of R.C.C. roof to an extent of 276.11 Sq.yds, equivalent to 230.82 Sq.mts situated at Mallampalle Village, Mulugu Mandal, Mulugu District, within the jurisdiction of Registration Sub District, Mulugu, Registration District Warangal. There is no Sy.No. of this propety and this property is located in Gramakantam of Mallampally. Boundaries: North: C.C. Road, South: Open place of Ravi, East: C.C. Road, West: House of Ancha Sudhakar Reddy.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

ఓటు అడిగే హక్కు టీబీజీకేఎస్‌కే ఉంది

- గెలిపించుకునే బాధ్యత సింగరేణి కార్మికులదే
- 60కి పైగా హక్కులు సాధించాం
- వారసత్వపు హక్కు చరిత్రాత్మకం
- బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : సింగరేణి కార్మికులను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)కే ఉందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సింగరేణి చరిత్రలో 60కి పైగా హక్కులను కేసీఆర్ సహకారంతో టీబీజీకేఎస్ సాధించిందని, అందులో జాతీయ కార్మిక సంఘాలు కాలరాసిన వారసత్వపు ఉద్యోగ హక్కు చరిత్రాత్మకమని అన్నారు. సోమవారం భూపాలపల్లిలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కారుణ్య నియామకాలతో వేలాది మంది కార్మికుల పిల్లలు ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ గెలిచే నాటికి సింగరేణి లాభాల్లో 16 శాతం మాత్రమే వాటా ఉండేదని, ప్రస్తుతం 32 శాతానికి పెరిగిందని తెలిపారు. భూపాలపల్లిలో 2 వేల క్వార్టర్లను కార్మికుల కోసం నిర్మించామని, ఇందులో 994 డబుల్ బెడ్రూం ఇండ్లున్నాయని అన్నారు. కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ. 25 లక్షలు ఇస్తున్నారని, ఇలా చెప్పుకుంటూ పోతే టీబీజీకేఎస్ సాధించిన హక్కులు అనేకం ఉన్నాయన్నారు. పార్టీ ఓటమి చెందిందని ఎవరూ అధైర్యపడొద్దని, ప్రతిపక్ష పాత్ర సమర్థవంతంగా పోషిస్తామని అన్నారు. కార్మికులకు అండగా ఉంటానని, కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నెల కూడా కాలేదని, నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేమని తప్పించుకుంటున్నదన్నారు. పథకాల అమలుకు నిబంధనలు పెడుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రేకులు వేస్తారన్నారు. కార్మికులు బాణం గుర్తుకు ఓటు వేసి టీబీజీకేఎస్‌ను గెలిపించాలని గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. సమావేశంలో బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, నాయకులు నల్లబెల్లి సదానందం, దేవరకొండ మధు, మల్లారెడ్డి, జగత్‌రావు, రాంచందర్, సజ్జనపు స్వామి, నర్సింగరావు, తాళ్లపల్లి శశికాంత్‌గౌడ్, పింగిళి రవీందర్‌రెడ్డి, మాడ హరీశ్‌రెడ్డి, బుర్ర రాజు, వెన్నంపల్లి కృష్ణమూర్తి, కరీం, అల్లూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

ఏటూరునాగారం/ మంగపేట, డిసెంబర్ 25 : ఇటీవల ఎల్కతుర్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మంతెన కాంతయ్య, మంతెన రేణుక, మంతెన చందన, మంతెన శంకర్, మంతెన భరత్ కుటుంబాలను మంత్రి సీతక్క సోమవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే తమిళనాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కమలాపురానికి చెందిన అయ్యప్ప భక్తులు తలారి సుబ్బయ్య నాయుడు, నర్రా సాంబయ్య, జరుపుల రాము, రాజు కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క సోమవారం పరామర్శించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

మృతుల కుటుంబాల ఇంటి వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క

రోడ్డు పనులకు శంకుస్థాపన

మండల కేంద్రంలో రూ. 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి నిధులు మంజూరు చేశారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు సీతక్కకు సన్మానం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల కమిటీ అధ్యక్షుడు చిటమట రఘు, నాయకులు వావిలాల చిన్న ఎల్లయ్య, దేవులపల్లి విజయ్‌కుమార్, గౌస్, వీసం నర్సయ్య, కొప్పుల సరిత, కర్ల అరుణ, లక్కీ, ముక్కెర లాలయ్య, కన్నాయిగూడెం జడ్పీటీసీ నామ చందు, గుడ్ల దేవేందర్, ఖలీల్, అయూబ్, మడుగూరి ప్రసాద్, మాధవ్ పాల్గొన్నారు.

బాల్య మిత్రుల ఆర్థిక చేయూత

టేకుమట్ల, డిసెంబర్ 25 : మండలంలోని ఎంపేడుకు చెందిన మ్యాడగోని శ్రావణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన బాల్య మిత్రులు ఆర్థిక చేయూతనందించారు. స్నేహితులంతా కలిసి జమచేసిన రూ.21,000 నగదును శ్రావణ్ తల్లిదండ్రులకు సోమవారం అందజేశారు. శ్రావణ్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బాల్య మిత్రులతో పాటు శ్రీ విఘ్నేశ్వర మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి జయంతి వేడుకలు

ములుగు రూరల్, డిసెంబర్ 25 : ములుగు జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతనిప్పుల భాస్కర్‌రెడ్డి ప్రభుత్వ దవాఖానలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవీంద్రాచారి, కొండారెడ్డి, వాసుదేవరెడ్డి, పరమేశ్వర్, కిరణ్ పాల్గొన్నారు.

కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 25 : సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ అనుబంధ సంఘమైన ఐఎన్‌టీయూసీ నాయకులతో కలిసి ఆయన ఆదివారం కేటీకే-5 ఇంక్లైన్, వర్క్‌షాప్ కార్మికులతో గేట్ మీటింగ్‌లో పాల్గొన్నారు. అనంతరం సింగరేణి ఆస్పత్రిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ సంఘం గడియారం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్యక్షుడు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

వనదేవతల దర్శనానికి పోటెత్తిన భక్తులు

తాడ్వాయి, డిసెంబర్ 25 : వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను దర్శించుకునేందుకు సోమవారం భక్తులు పోటెత్తారు. వరుసగా సెలవులు రావడంతో అమ్మవార్లను ముందస్తుగా దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి గిరిజన సంప్రదాయ పద్ధతుల్లో అమ్మవార్ల గద్దెలపై పసుపు, కుంకుమ, ఒడిబియ్యం, నూతన వస్త్రాలు, పూలు, పండ్లు, బంగారం (బెల్లం) సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లాపాపలు చల్లగా ఉండాలంటూ మొక్కులు చెల్లించుకున్నారు. తల్లుల నామస్మరణతో గద్దెల ప్రాంగణం మార్మోగింది. తల్లులకు యాటలను సమర్పించి గద్దె పరిసరాలతో పాటు సమీప అటవీ ప్రాంతంలో వంటలు చేసుకుని విందుభోజనాలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ట్రాఫిక్ జామ్ తలెత్తకుండా తాడ్వాయి ఎస్ఐ ఓంకార్‌యాదవ్ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గద్దెల ప్రాంగణంలో కిక్కిరిసిన భక్తులు